క్లుప్తంగా

వినాయక చవితి శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో అందరికీ సకల శుభాలు, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.

దేవస్థాన సూచిక బోర్డు ఏర్పాటు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానానిక సంబంధించిన రహదారి సూచిక బోర్డులను సిరొంచ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం సూపరిటెండెంట్ బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అక్షరాల్లో ఉన్న బోర్డును ఏర్పాటు చేశారు. ముఖ్య అర్చకుడు ఫణీంద్రశర్మ, ఉద్యోగులు శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో చేరడానికి విద్యార్థులు దరఖాస్తులను చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతి శుక్రవారం పేర్కొన్నారు. 2024–25 సంవత్సరానికి గాను నాలుగోవ విడత స్పాట్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రిషియన్ విభాగంలో 3, ఫిట్టర్ 5, కోపా 17, సివిల్ విభాగంలో 24 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సెప్టెంబర్ 20 వరకు చేసుకోవాలని సూచించారు.

పరామర్శ



చిట్యాల: మండలంలోని గుంటురూపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించి మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, నాయకులు పువ్వాడ వెంకన్న, పాశం శ్రీమన్నారాయణ, సదా, ప్రశాంత్, కొంక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల: మండలంలోని జడలపేట శివారులో పోలీసులు శుక్రవారం తనిఖీలు చేస్తున్న క్రమంలో రెండు వాహనాలలో 69 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొరేపల్లి నుంచి మహారాష్ట్రకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు డ్రైవర్లు నూనె సదానందం, కానుగుల నరేష్, కక్కెర్ల సదానందం తెలిపినట్లు పేర్కొన్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అదుపు తప్పి వాహనం బోల్తా..



భూపాలపల్లి రూరల్: వాహనం (ట్రాలీ) బోల్తా పడి డ్రైవర్‌కు గాయలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని రాంపూర్ గ్రామం అటవీ ప్రాంతంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం జనగాం జిల్లాకు చెందిన ఉల్లిగడ్డల చిరువ్యాపారి వ్యాపార నిమిత్తం గొల్లబుద్దారం నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్నాడు. ఈ క్రమంలో రాంపూర్ గ్రామ సమీపంలో వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టి కాల్వర్టులో పడింది. వాహనంలో ఉన్న డ్రైవర్‌కు స్వల్పగాయలు కాగా భూపాలపల్లిలో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు.

ఇద్దరికి గాయాలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని పెట్రోల్‌పంపు వద్ద శుక్రవారం ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆటోకు ఆర్టీసీ బస్సు అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న మహదేవపూర్‌కు చెందిన బర్రెపిట్టల లచ్చన్న, పలిమెలకు చెందిన పాగె కిష్టయ్య చేతులకు, తలకు గాయాలయ్యాయి. వెంటనే మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..



భూపాలపల్లి అర్బన్: తయారు చేసిన వినాయక మట్టి విగ్రహాలను చూపిస్తున్న విద్యార్థులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్‌అసిస్టెంట్ మడ్క మధు ఆధ్వర్యంలో శుక్రవారం 50మంది విద్యార్థులు కలిసి దాదాపు 120 మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ.. పర్యావరణహిత వినాయక చవితి జరుపుకోవాలని మట్టి వినాయకులను విద్యార్థులతో తయారు చేయించినట్లు తెలిపారు. మట్టి గణపతులనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పూజించడం వల్ల నీటిలో కరగకుండా కాలుష్యాన్ని వెదజల్లి జలసరాలకు అవి తాగినటువంటి జంతువులకు, మనకు హాని కలుగుతుందని తెలిపారు. కాగా, తయారు చేయించిన మట్టి వినాయక విగ్రహాలను గ్రామ ప్రజలకు శనివారం ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పించనట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరిత, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పాడుదాం అనే నినాదంతో మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేసి ప్రదర్శన ఇచ్చారు. విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను పలువురికి పూజ కోసం అందజేశారు. మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత మాట్లాడుతూ.. వినాయకచవితి పర్వదినానికి మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. వివిధ రకాల హానికర రసాయనాలను పూసి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా నీటిలో సులభంగా కరిగే మట్టి ప్రతిమలను మాత్రమే పూజించాలని అన్నారు. అనంతరం విగ్రహాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పంపిణీ చేశారు.



భూపాలపల్లిలో మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు



కాళేశ్వరంలో..



కాటారంలో..



రేగొండలో..

నిధులు దుర్వినియోగం చేయొద్దు



మాట్లాడుతున్న వసుమతి

చిట్యాల: ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేయించాలని అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రెసిడింగ్ అధికారి, అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులలో అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రజావేదికలో 25 గ్రామ పంచాయతీలలో పని చేసే ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ మెట్‌లకు రూ.4లక్షల 75వేలు జరిమానా విధించారు. కాగా, అత్యధికంగా చిట్యాల గ్రామంలో రూ.1,08000, ఒడితలలో రూ.95347, బావుసింగ్‌పల్లిలో రూ.72805, నైన్‌పాకలో రూ.33873, జూకల్‌లో రూ.33828, నవాబుపేటలో రూ.30,003, పాసిగడ్డతండాలో రూ.15,635లతో పాటు పలు గ్రామాలకు చెందిన వారికి జరిమానా విధించారు. కాగా ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ధరమ్‌సింగ్, అంబుష్‌మ్యాన్ శ్రీనివాస్, జిల్లా విజిలెన్స్ కమిటీ కన్వీనర్ రుబేనా, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామకృష్ణ, రిటైర్డ్ ఎంపీడీఓ రామయ్య, ఏపీఓ హలీమ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



రాజయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన గుండెల్లి రాజయ్యను మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌మార్‌లు ఘనంగా సన్మానించారు. ఇటీవల రాజయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం హైదరాబార్‌లో చేపట్టిన వేడుకలకు అతని తరుపున ప్రధానోపాధ్యాయుడు సత్కారాన్ని స్వీకరించి శుక్రవారం ఆయన ఇంటివద్ద మొట్లపల్లి, మొగుళ్లపల్లి పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి మెమోంటో, ప్రశంస పత్రం, నగదు పారితోషికాన్ని అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించనట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్‌డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గుండెల్లి రాజయ్య విధులపై అంకిత భావంతో పనిచేస్తూ అనునిత్యం విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేయడంతో అవార్డును అందుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పోలు నాగరాజు, ఉపాధ్యాయులు నరసింహస్వామి, ప్రవీణ్కుమార్, వెంకన్న, సురేందర్, రవీందర్, విజయభాస్కర్, భాగ్యశ్రీ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై మహేందర్

కాటారం(మహాముత్తారం): ప్రజలు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని మహాముత్తారం ఎస్సై మహేందర్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో మండలంలో శుక్రవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అటవీ గ్రామాలకు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అటువైపుగా రాకపోకలు సాగించే ప్రయాణీకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను విచారించి వదిలివేశారు. మండలంలోని కనుకునూర్‌లో ఎస్సై ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్సై గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. మావోలు గ్రామాల్లోకి వస్తే సమాచారం అందించాలని వారికి సహకరిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ఎస్సై మహేందర్‌తో పాటు సివిల్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

యువతి అప్పగింత

రేగొండ: ఇష్టంలేని పెళ్లితో ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతిని తిరిగి తల్లిదండ్రులకు శుక్రవారం అప్పగించినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతికి తల్లిదండ్రులు పెళ్లి నిశ్చయించారు. కాగా, పెళ్లి ఇష్టంలేని కారణంగా గత నెలలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో గత నెల 28న యువతి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞాంతో యువతి ఆచూకిని తెలుసుకుని తీసుకువచ్చి యువతిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కాళేశ్వరం: మహదేవపూర్‌లో ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బీఐ డీజీఎం జగదీష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం 35 వలలను మత్స్యకారులకు అందజేశారు. మహిళలకు లంచ్ క్యారీబ్యాగ్స్, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

'యూడైస్'పై హెచ్‌ఎంలకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో హెచ్‌ఎంలు

కాళేశ్వరం: మహదేవపూర్‌లోని మండల విద్యావనరుల భవన సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లకు జిల్లా కోఆర్డినేటర్ రాజ గోపాల్ ఆధ్వర్యంలో యూడైస్ నమోదుపై అవగాహన కల్పించారు. పాఠశాలలోని సమస్యలు, వసతుల సౌకర్యాలపై యూడైస్ నమోదు ప్రక్రియపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యాధికారి దేవానాయక్, మండల నోడల్ అధికారి శంకరయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం బంధం రాజిరెడ్డి, ఆయా ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్సై



క్షతగాత్రుడిని తీసుకెళ్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన గుండ నర్సయ్య వీఆర్‌ఏగా తన విధులు ముగించుకుని జడలపేట నుంచి చిట్యాలకు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో జడలపేట శివారు పల్లె ప్రకృతి మలుపు వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై శ్రావణ్‌కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి అతడిని పోలీస్ వాహనంలో స్థానిక సివిల్ ఆస్పత్రికి తీసుకవచ్చి చికిత్స చేయించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది నవీన్, లింగన్న ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



టేకుమట్ల: చెక్కు అందిస్తున్న సీడ్స్ ఉద్యోగులు



భూపాలపల్లి రూరల్: సాయం అందజేస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని సోమనపల్లికి చెందిన ఉద్దమారి తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సీడ్స్ ఉద్యోగులు, ఆర్గనైజర్లు రూ.4లక్షల 45వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కుతో పాటు, ఇంటి అవసరాల కోసం రూ.30వేలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుపతి సీడ్స్ కంపెనీలో పని చేస్తున్న రోజులు అందరితో ఎంతో కలివిడిగా ఉండేవాడని, ఆయన జ్ఞాపకాలు తమ వెన్నంటే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ ఉద్యోగులు, ఆర్గనైజర్లు ఉన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపల్ పరిధి కాశింపల్లికి చెందని సిద్దం రాకేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెల సంపత్ పటేల్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. సంఘం ప్రధాన కార్యదర్శి గండు రమేశ్, కోశాధికారి గుమ్మడి ప్రదీప్, ఉపాధ్యక్షుడు పిప్పాల రాజేందర్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు కొటం రవి, కరుణాకర్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



మండల కమిటీ సభ్యులు

రేగొండ: రేగొండలోని ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్, ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్ హాజరై మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుస్స సధాకర్, ప్రధానకార్యదర్శిగా కొమిరెడ్డి మధుకర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా పోరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, నోడల్ అధికారి రాజు, జిల్లా బాధ్యులు సతీష్‌రెడ్డి, సూదం సాంబమూర్తి, ఆలూరు రమేశ్, అలీ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

మంగపేట: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని రమణక్కపేట పంచాయతీ పరిధిలోని విజయరావుపేట, వెంకటగిరిపేట ప్రాంతాల్లో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. వైద్య శిభిరంలో హెచ్‌వి పద్మ, ఏఎన్‌ఎం సీతమ్మ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సుమారు 25 మంది 15 రోజులకు పైబడి దగ్గు, తెమడతో బాధపడుతున్నట్లుగా గుర్తించి వారందరికీ తెమడ పరీక్షలు చేశారు.

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ పరిధిలోని రాజుపేట ఉప్పరకాలని, తిమ్మాపురంలో వైద్యాధికారి నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు అరుణ, సీతారావమ్మ, సింధూజ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): కాచి చల్లార్చిన నీటినే తాగాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరాపురం, ఇప్పలగూడెం, నాయకుల గూడెం, నూగూరు గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు.

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



కాటారం: మాట్లాడుతున్న డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి



టేకుమట్ల: అవగాహన కల్పిస్తున్న సీఐ మల్లేష్‌యాదవ్

కాటారం: ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీలు తీసుకోవాలిస్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన జాగ్రత్తలు, నిబంధనలపై డీఎస్పీ అవగాహన కల్పించారు. వినాయక మంటపాలు ఏర్పాటు చేస్తున్న ప్రతి ఉత్సవ కమిటీ ఆన్‌లైన్ ద్వారా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున పోలీసుల సూచనలు పాటిస్తూ విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లాలని తెలిపారు. ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐ నాగార్జునరావు, ఎస్సై మ్యాక అభినవ్, ఆయా గ్రామాల ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

టేకుమట్ల/చిట్యాల: గణేష్ మండప నిర్వాహకులు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సీఐ మల్లేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గోగికారి ప్రసాద్, చిట్యాలలో ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో గణపతి మండప నిర్వాహకులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మండప నిర్వాహకులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని సూచించారు. మండపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పగలు, రాత్రి ఇద్దరు ఉండాలన్నారు. మండపంలో విద్యుత్ కనక్షన్ తీసుకున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో తక్కువ శబ్దంతో మైక్‌లను నిర్వహించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని అన్నారు. కుల, మతాలను రెచ్చగొట్టే విధంగా పాటలను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొమ్మిది రోజుల పాటు ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని, డీజేలకు అనుమతి లేదని, నిమజ్జనం రోజు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు, పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు.



మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై అశోక్ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు.

సన్మానం



కుమారస్వామిని సన్మానిస్తున్న చైర్మన్ వీరయ్య

భూపాలపల్లి రూరల్: హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పారా స్పోర్ట్స్ ఆత్మీయ సన్మాన సభలో జిల్లాకు చెందిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి గౌడ్‌ను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ.. దివ్యాంగుకు చేస్తున్న సేవలను గుర్తించి తనను సన్మానించినందుకు కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలననే ఉత్సహం కలిగిన వారు 99494 24725 నంబరును సంప్రదించాలని తెలిపారు.